




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 164 | కర్నూలు | శుక్రవారం జూలై 11 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ఉద్యోగాలే కాదు..రాజకీయాల్లోకి కూడా రండి



పుట్టపర్తి,జూలై10 ): ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రబుత్వం నిర్వహించింది. వరుసగా రెండో ఏడాదీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మెగా పీటీఎం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయుడిగా మారారు. జెడ్పీ హైస్కూల్‌లో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అంటూ స్టూడెంట్స్‌కు చెప్పారు చంద్రబాబు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతోపాటు- బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం, మంత్రి తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ క్యాడెట్‌లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు-.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటు-తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు- ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారు. తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది మన గురువు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశాం. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోంది. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. పవన్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌లో చంద్రబాబు

## కొత్త చెరువు జెడ్పీపాఠశాలలో బాబు టీచర్ అవతారం

## స్టూడెంట్‌గా మారిన మంత్రి లోకేశ్



# మార్కులు తక్కువొచ్చాయని ఆవేదన వద్దు

### ఆత్మస్థయిర్యంతో పట్టుదలగా ముందుకు సాగాలి

### లీప్ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు చేయొచ్చు

### బడ బయటే పాలిటిక్స్ ఉండాలి: లోకేశ్



పుట్టపర్తి,జూలై10( : గురుపౌర్ణమి నాడు పుట్టపర్తిలో మెగా పీటీఎమ్ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండవని.. బడి గేటు బయటనే పాలిటిక్స్ అని చెప్పుకొచ్చారు. ఒక్క మార్కు తక్కువ వస్తే విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారని... ఇలా చేయడం తప్పని.. పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సవాళ్లు ఎదుర్కోవడం అంటే తనకు ఇష్టమన్నారు. విద్యాశాఖలో లీప్ యాప్ తీసుకొచ్చామని.. దీన్ని పేరెంట్స్ అందరూ డౌన్‌లోడ్ చేసుకొని అందులో ఉండే పిల్లల వివరాలు, విద్యా ప్రమాణాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు కూడా చేయవచ్చన్నారు. డ్రగ్స్ వల్ల క్యాన్సర్ వస్తుందని... అందుకే డ్రగ్స్ వద్దు బ్రో అని పిలుపునిచ్చారు. అమ్మంటే రెండు అక్షరాలు కాదని.. అమ్మను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తాను విద్యాశాఖ మంత్రి అవగానే ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. పిల్లలు ఇంటికి వచ్చాక చదువుపై పేరెంట్స్ బాధ్యతగా ఉండాలని సూచించారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారని.. విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటుతామని వెల్లడించారు. ప్రతి మొక్కకు గ్రీన్ పాస్ పోస్ట్ ఇస్తున్నామని తెలిపారు. గ్రీన్ పాస్ పోస్ట్ ద్వారా మొక్క పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. 2019లో మంగళగిరిలో ఓడిపోయానని... కానీ కసితో కష్టపడి 2024లో భారీ మెజార్టీతో విజయం సాధించానని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఓ యువతిపై జరిగిన సంఘటన తనను కలచి వేసిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో శ్రీ సత్యసాయి జిల్లాకు మురళీ నాయక్ మృతి చెందారని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

# మానవ అక్రమ రవాణా ముఠా చెరలో కుమారులు

### తక్షణమే రక్షించి ఆదుకోండి

### డిప్యూటీ సిఎం పవన్‌కు ఓ మహిళ మొర

### విదేశీ వ్యవహారల మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్య

అమరావతి,జూలై10 ):ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం 2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు. తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ- సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ- సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు- 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ- సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.



# జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

### పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి అనగాని

బాపట్ల,జూలై10 ): విద్యార్థుల భవిష్యత్‌కు పేరెంట్స్, టీచర్లతో పాటు సమాజం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపల్ ఉన్నతపాఠశాలకు వెళ్లిన ఆయన.. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0లో పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో పీటీఎం 2.0 నిర్వహణ చారిత్రక మైలురాయి అని చెప్పారు. ఈ సమావేశాలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, టీ-చర్లు, పేరెంట్స్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చిందని చెప్పారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రభుత్వ బడులకు 5 లక్షల మంది విద్యార్థులను దూరం చేశారు. వైకాపా హయాంలో ఒక్క డీఎస్సీ లేదు. టీ-చర్లకు సరిగా జీతాల్లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక .వినుకొండలో నిర్వహించిన పీటీ-ఎం 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పాఠశాల పండగ రాష్ట్ర విద్యా విప్లవానికి నాంది అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న రకాల పథకాల అమలుతో విద్యా వ్యవస్థకు కొత్త వెలుగులు వచ్చాయన్నారు. పారదర్శక -టె-ండర్ల వల్ల కిట్లలో రూ.63.80 కోట్లు- ఆదా అయిందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్, టీ-చర్స్, సొసైటీ- కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు.

# బ్రిడ్జి దుర్ఘటనలో 15కుపెరిగిన మృతుల సంఖ్య

### మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం

### ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్

గాంధీనగర్,జూలై10 ): ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి



సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు- పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. 'అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.

# రాష్ట్రంలో జనగణనకు రాప్రభుత్వం పచ్చజెండా

### 2027 మార్చి1 నుంచి జనగణన

### పక్రియకు ఉత్తర్వులు జారీ

అమరావతి,జూలై10( రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన పక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం (ఈ।షసశ ఏ÷ఎష) నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం కానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన పక్రియ మొదలుకానుంది.

శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY

శుక్రవారం జూలై 11 2025

# సంపాదకీయం

## బ్రిక్స్‌పై అగ్రరాజ్యం అక్కసు

బ్రిక్స్ దేశాలపై ఇప్పటికే ట్రంప్ కన్నెర్రచేశారు. అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలపై 10శాతం అదనపు సుంకం తప్పదంటున్నారు. అయితే ట్రంప్ ఏకపక్ష టారిఫ్‌లను వ్యతిరేకించాయి బ్రిక్స్ దేశాలు. బ్రిక్స్ ప్రకటనపై భారత్ కూడా సంతకం చేసింది. రియో డిక్లరేషన్‌పై రియాక్షయిన ట్రంప్..బ్రిక్స్ దేశాలను వదిలేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు. కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది. భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ, 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటించారు. బ్రిక్స్ కూటమిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి నోరు పారేసుకున్నారు. అమెరికాను ఇబ్బంది పెట్టడానికి, డాలరును దెబ్బకొట్టడానికే బ్రిక్స్ ఏర్పాటైందని ఆయన మండిపడ్డారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలపై 10శాతం సుంకాలను విధిస్తామని ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. 'వారు ఆటలాడటానికి ప్రయత్నిస్తే నేనూ ఆడతా. ఎవరైనా బ్రిక్స్‌లో ఉంటే వారిపై 10శాతం సుంకాలు తప్పవు. బ్రిక్స్ ఇప్పటికే చీలిపోయింది. ఒకరిద్దరు మాత్రమే బ్రిక్స్‌లో ఉన్నారు. వాస్తవానికి బ్రిక్స్‌తో పెద్ద ముప్పేమీ లేదు. కానీ వారు డాలరును ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా అనుమానం కలుగుతోంది. డాలర్ విలువను కోల్పోవడానికి సిద్ధంగా లేం. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో 'బ్రిక్'గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో 'బ్రిక్స్'గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపటడం లేదు. బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి మేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉ . బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

## మహిళలు వాళ్ల కాళ్ళ మీద వారు నిలబడే శిక్షణ పొందడం చాలా సంతోషం






కర్నూలు, జూలై 10 (శ్రీచక్ర): శ్రీభరతమాత ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం,కే"శే"గుణంపల్లి నారాయణమ్మ గారు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రశంస పత్రం వితరణ కార్యక్రమం శనివారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం జి పుల్లారెడ్డి భవన్, భరతమాత దేవాలయం వెనుక, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టీసీ . మద్దిలేటి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా శ్రీమతి సునీత కుట్టు శిక్షణ కేంద్రం, కుమారి సంఘవి కంప్యూటర్ శిక్షణ కేంద్రం మహిళలకు ఉపాధి కలిగించాలని ఉచిత శిక్షణ ఇస్తూ మహిళలకు ఉపాధి కలిగించే నైపుణ్యాన్ని పెంపొందిస్తూ వారి కాళ్ళ మీద వారు నిలబడే శిక్షణ పొందడం చాలా సంతోషం తెలిపారు. గుమ్మల సత్యం భాగ్యనగర క్షేత్ర సంఘటన మంత్రి విశ్వ హిందూ పరిషత్ సేవా కార్యక్రమాలు భాగంగా మహిళలకు కుట్టు, కంప్యూటర్, మెహందీ, బ్యూటిషన్ శిక్షణ అవసరమైన చోట ఉచిత శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, గురుమూర్తిగారు ప్రాంత సేవా కన్వీనర్, ఈపూరి లక్ష్మి ప్రాంత దుర్గా వాహిని కన్వీనర్, నీలి నరసింహ కర్నూలు విభాగ్ విశేష సంపర్క కన్వీనర్, రమేష్ జిల్లా సేవా కన్వీనర్, శేఖర్ గుప్తా జిల్లా సహా సేవా కన్వీనర్, ఉపేంద్ర నాయక్, శిక్షణ పొందిన మాతృమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మృత్తిక సంగ్రహణ మహోత్సవం

### శ్రీ మఠంలో గురుపౌర్ణమి వేడుకలు

### -మృత్తికకు ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతులు





మంత్రాలయం, జూలై 10, (శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో అత్యంత పవిత్రమైన మృత్తిక సంగ్రహణ మహోత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం ఆషాఢ శుక్లా పూర్ణిమి పురస్కరించుకుని పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో, స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఉంచి శ్రీ మఠం దగ్గర నుంచి తుంగభద్ర నది సమీపంలోని తులసి వనం వరకు అశేష భక్తుల నడుమ మేళ తాళాలు మధ్య ఊరేగించారు. తులసి వనంలో మృత్తికకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి స్వర్ణ పల్లకిలో మృత్తికను ఉంచి మఠం వరకు ఊరేగించి, రాఘవేంద్ర స్వామి మూల బృందావనం ముందు ఉంచి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థలు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం మృత్తికను మూల బృందావనం పై అధిష్టించనున్నారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు,, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవచార్, కుర్డీ జయతీర్థాచార్,మఠం పండితులు, అర్చకులు, మంత్రాలయం సిఐ రామానుజులు , సాంస్కృత పాఠశాల విద్యార్థులు, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి -జనసేన పార్టీ ఇన్చార్జి బి. లక్ష్మన్న





మంత్రాలయం , జూలై , 10, (శ్రీచక్ర) : విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట అధ్యక్షులు బి. లక్ష్మన్న అన్నారు. గురువారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, తల్లి తండ్రి గురువు దైవం నలుగురు ఈ ప్రపంచంలో పూజింపదగిన వ్యక్తులని తల్లి తండ్రి తర్వాత గురువుకు మూడో స్థానం ఇచ్చారని నాలుగో స్థానం దైవానికి ఇచ్చారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో కూడా రాణించి మన స్కూలు ను జిల్లాలోనే కాక రాష్ట్రంలోను మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక ఇంట్లో ఎంత మంది చదివే వాళ్ళు ఉంటే అంతమందికి సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారు. స్కూల్స్ లో ఏవైన సమస్యలు ఉంటే ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఎంఈఓ రాగన్న ,ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఫుట్బాల్ క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థిని ముస్కాన్ కు ఆయన రూ. 5 వేలు నగదు బహుమతి అందజేశారు. అంతకు ముందు ఎంఈఓ రాగన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య లకు ఘన సన్మానం చేసి రాఘవేంద్ర స్వామి మెమోంటో అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అనురాధ , ఎమ్మార్వో రమాదేవి కూటమి నాయకులు డిసి తిమ్మప్ప, వరదరాజులు, ఎంపిటిసి వెంకటేష్ రాఘవేంద్ర , శివకుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు తులాభారం.. -శ్రీ మఠానికి బ్యాటరీ వాహనాలు విరాళం





మంత్రాలయం , జూలై 10,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం గురుపౌర్ణిమి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు వివిధ ఫల పుష్ప ఫలహారాలు, వస్తువులతో భక్తులు ఘనంగా తులాభారం నిర్వహించారు. అనంతరం కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన గోకుల్ ఎం.ఎస్. రామయ్య ఫౌండేషన్ వారు శ్రీ మఠానికి రెండు బ్యాటరీ వాహనాలను విరాళంగా అందజేశారు. వీటికి పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

### కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు





కర్నూలు, జూలై 10 (శ్రీచక్ర): ఎన్నికల్లో బీఎల్‌వోలు ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండోరోజు బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు వివరించడమే తొలి అడుగు కార్యక్రమం

### -మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘువేంద్రరెడ్డి



మంత్రాలయం , జూలై 10,(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రగతిని ప్రజలకు వివరించడమే సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం అని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయన గ్రామ నాయకులు రంగన్న , దబ్బుల రోగప్ప , లక్ష్మన్న లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం రాజకీయ ప్రచారం కాకుండా ప్రజల తో ప్రత్యక్షంగా అనుసంధానం సాధించేందుకు మంచి అవకాశం అన్నారు . కార్యక్రమం ద్వారా ప్రజలు స్పందన ఆశాజనకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎలసి డిసి వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర , టీడీపీ నాయకులు చావిడి వెంకటేష్ , ఆర్ లక్ష్మన్న , దేవదాసు , బీరప్ప , వీరేష్ , క్లస్టర్ , బూత్ ఇన్చార్జు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘువేంద్రస్వామి మఠంలో భక్తుల సందడి





మంత్రాలయం,జూలై 10, (శ్రీచక్ర) :ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శ్రీ మఠంలో సందడి నెలకొంది. గురువారం గురుపౌర్ణిమి కావటంతో స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీ మఠం అధికారులు చర్యలు చేపట్టారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు



కర్నూలు, జూలై 10 (శ్రీచక్ర): ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిస్పీ జె. బాబు ప్రసాద్ 3 పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను గురువారం తనిఖీ చేయించారు. కర్నూలు పట్టణంలోని రవీంద్ర భారతి జూనియర్ కళాశాల- క్రిష్ణానగర్ , కేశవ రెడ్డి స్కూల్, గుడ్ షప్పర్ట్ స్కూల్, తదితర స్కూళ్ళు , కళాశాల పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసు అధికారులు తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని , విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై నిఘా ఉంచి 17,467 మందిని జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలలోని విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు ఆకతాయిలకు కౌన్సిలింగ్ చేశారు.



# కప్పట్రాళ్ళ గ్రామంలో “డ్రగ్స్ వద్దు బ్రో” అనే పోస్టర్లు ఆవిష్కరణ

**ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**
**కప్పట్రాళ్ళ గ్రామంలో మెగా టీచర్స్ పేరెంట్ “ 2.0 మీటింగ్...**
**విద్యార్థులతో ఆత్మీయ సమావేశం**
**గత ఏడాది 10, 9 వ తరగతులలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత**





కర్నూలు, జూలై 10 (శ్రీచక్ర): డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు పిలుపునిచ్చారు. గురువారం దేవనకొండ మండలం కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో “ మెగా టీచర్స్ పేరెంట్ “2.0 మీటింగ్ నిర్వహించారు. ఈగల్ ఐజి , కర్నూలు జిల్లా ఎస్పీలు ముఖ్య అతిథిగా పాల్గొని “ డ్రగ్స్ వద్దు బ్రో “ అనే కార్యక్రమంపై అవగాహన చేశారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశంపై ఐజి, జిల్లా ఎస్పీలు అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ.“ మెగా టీచర్స్ పేరెంట్ “ 2.0 మీటింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ళ గ్రామం మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలంటే పిల్లల తోనే సాధ్యమన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని విద్యార్థులతో కలిసి ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ బడులకు విద్యార్థులు బాగా రావాలన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కరణలో “డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది”,“బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తుల్లో పిల్లల పై అఘాయిత్యాలు “ “డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు “ అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్థులు చదువుకోవాలి, సాధించాలంటే ఎక్కడ ఉన్నా సాధించవచ్చన్నారు. పుస్తకాలు బాగా చదవాలన్నారు. 10 వ తరగతిలో 100 శాతం ఫలితాలు ఈ స్కూల్ విద్యార్థులు సాధించాలన్నారు. ఐజి ఆకే రవికృష్ణ తండ్రి అయిన ఆకే పల్లంరాజు జ్ఞాపకార్థంగా గత ఏడాది 10 వ తరగతి, 9 వ తరగతులలో ప్రథమ , ద్వితీయ , తృతీయ స్థానాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కప్పట్రాళ్ళ గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలన్నారు. కప్పట్రాళ్ళ గ్రామాన్ని ఐజి ఆకే రవికృష్ణ గారు దత్తత తీసుకోవడం కప్పట్రాళ్ళ గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ఈ గల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల విద్యార్దులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమం కంటే అంతకు ముందుగానే ఐజి ఆకే రవికృష్ణ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ళ గ్రామంలోని తానా భవనంలో కప్పట్రాళ్ళ రైతులతో పాటు దేవనకొండ మండలంలోని కొన్ని గ్రామాల రైతులకు సేట్రీస్ మరియు నవ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణి చేశారు. గ్రామంలో సే ట్రీస్ ద్వారా నాటిన పండ్ల తోటలను పరిశీలించారు. వ్యవసాయ పరికరాలు అందజేశారు. పొదుపు మహిళలతో మాట్లాడారు. బయోగ్యాస్నుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాల్మికి సంఘం స్టేట్ చైర్మన్ బొజ్జమ్మ , పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , దేవనకొండ సిఐ వంశీనాథ్, ఎంపిటిసి చింతమాను రూపమ్మ, కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రశాంతి,విశ్రాంత హెడ్మాస్టర్ రామరాజు, హైస్కూల్ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటి రమేష నాయుడు, వ్యవసాయ అధికారి అక్బర్ భాషా, సే ట్రీస్ మేనేజర్ బి నారాయణ , నవ యూత్ అసోసియేషన్ సీఈవో యు నరసింహులు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, గ్రామస్తులు కప్పట్రాళ్ళ మల్లికార్జున, మధు, ఈరన్న, ఎల్ ఐ సి రాజు, చింతమాను రవికుమార్, ఈగల్ టీం సిబ్బంది, కప్పట్రాళ్ళ గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్దులు ఉన్నారు.

## విద్యా రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే అద్భుతమైన వేదికలు

**డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**





డోన్, జూలై 10 (శ్రీచక్ర): డీఆర్ .బిఆర్ అంబేద్కర్ గురుకుల(బాయ్స్) పాఠశాల ప్రాంగణంలో మెగా పీటీఎం 2.0 (మెగా పేరెంట్ టీచర్ మీటింగ్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. గురువారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు నిర్వహిస్తున్న మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు విద్యా రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే అద్భుతమైన వేదికలు అన్నారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ? విద్యార్థుల మూడింటి మధ్య సహకారం ఉండటం తప్పనిసరి. ఇది ఒక బలమైన మూలస్తంభంలా పనిచేస్తుంది. విద్యాభివృద్ధి కేవలంగదిలోనిబోర్డు మీద లెక్చర్లతో కాదు, ఇంటి నుండి పాఠశాల వరకు ప్రతి అడుగులో మద్దతు అవసరం. ప్రస్తుతం మన ప్రభుత్వం,ఐది మంచి ప్రభుత్వం అనే సిద్ధాంతంతో, ప్రతి విద్యార్థి మంచి విద్య పొందేందుకుఎంతోకృషిచేస్తోంది. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, డిజిటల్ తరగతులు, నూతన మౌలిక సదుపాయాలు, మరియు టీచర్ ట్రైనింగ్లు ఇవన్నీ మీపిల్లల భవిష్యత్తు మెరుగుపరచ డానికే. ఈ మెగా పీటీఎం 2.0 ద్వారామనపిల్లలప్రగతిపై,బోధన ప్రమాణాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన లభిస్తుంది. అలాగే, ఉపాధ్యాయులకు కూడా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.నేను మీకు హామీ ఇస్తున్నాను ? మీ పాఠశాల అభివృద్ధికి, పిల్లల మంచి కోసం కావలసిన సహకారం నా తరపున ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. మనమంతా కలిసికట్టుగా పనిచేస్తేనే నిజమైన మార్పు సాధ్యం. విద్యార్థులకు ఒక వెలుగైన భవిష్యత్తు నిర్మిద్దాం. ప్రతి విద్యార్థి మన రాష్ట్రానికి ఒక విలువైన సంపదగా ఎదగాలి అని ఎమ్మెల్యే తెలిపారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే




ఎమ్మిగనూరు,జులై 10(శ్రీ చక్ర):-ఎమ్మిగనూర్ పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు గురువారము ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే ను ఘనంగానిర్వహించారు.ముందుగా వినాయకుడికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి పేరెంట్స్ మీటింగ్ లో సందేహాలను నివృత్తి చేసుకొవటంజరిగింది.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడు తూ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపడంలో తల్లిదండ్రుల భాగం కూడా ఎంతో అవసరం ఉందని చెప్పారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం పేరెంట్ ఎస్సై శ్రీనివాసులకు శాలువా కప్పి సన్మానించడంతో పాటు తల్లిదండ్రులకు విద్యార్థులతో పాదాభివందనాలు చేయించారు . కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# రెండు వృషణాలూ ఒకేవైపు

**మిలయన్ మందిలో ఒకరికే వచ్చే అత్యంత అరుదైన సమస్య**
**5 ఏళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స**




కర్నూలు, జూలై 10 (శ్రీచక్ర): సాధారణంగా అబ్బాయిల్లో ఎవరికైనా వృషణాలు రెండూ రెండువైపులా ఉంటాయి. కానీ, ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 5ఏళ్ల బాలుడికి మాత్రం అలా కాకుండా రెండు ఒకవైపు ఉన్నాయి. ఒక మిలిమన్ మందిలో ఒకరికి మాత్రమే వచ్చే ఈ అత్యంత అరుదైన సమస్య. అయితే అతడికి కుడి వైపు వృషణం విపరీతంగా వాచిపోయి, ఎర్రగా అయ్యి, బాగా నొప్పి వచ్చింది. దాంతో అతడి తల్లిదండ్రులు వెంటనే కర్నూలు కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ అతడి సమస్య ఏంటన్నది గుర్తించి, శస్త్రచికిత్స చేసి నయం చేసిన ×కిమ్స్ కడల్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ పీడియాట్రిక్, నియోనాటల్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ వి. సాయిప్రసూన ఇందుకు సంబంధించిన వివరాలు గురువారం విలేకర్లకు వెల్లడించారు. కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ఆటో నడుపుతూ జీవినం సాగిస్తున్నాడు అతడి ఐదేళ్ల కుమారుడికి కుడి వైపు వృషణం బాగా వాపు, నొప్పి ఉండడంతో కర్నూలులోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి ఎమర్జెన్సీకి తీసుకొచ్చారు. ఇక్కడ ముందుగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేసి చూస్తే హెర్నియా అని నివేదిక వచ్చింది. అంటే పేగు స్క్రోటమ్ లోనికి జారిపోవడం వల్ల అది బాగా ఒత్తడంతో పేగు వాపు వచ్చి ఉంటుందని భావించాము. కాగా బాబును పరీక్షించినప్పుడు ఎడమవైపు వృషణం కనిపించలేదు. దాంతో తల్లిదండ్రులను అడిగితే రెండూ ఉన్నాయని చెప్పారు. అప్పుడు బహుశా అది వెనక్కి వెళ్లి ఉంటుందని, తర్వాత మత్తు ఇచ్చినప్పుడు వస్తుందని అనుకున్నాం. పేగులకు సమస్య రాకూడదు అని వెంటనే హెర్నియా శస్త్రచికిత్స చేయడానికి అంతా సిద్ధం చేశాం. తీరా ఓపెన్ చేసి చూస్తే హెర్నియా శాక్ నుండి రెండు వృషణాలు రావడం కనిపించింది. రెండు వైపులా వృషణాలు నుండీ స్పెర్మాటిక్ కార్డ్ అంటే వీర్యకణాలు ఉత్పత్తి అయ్యి, అవి బయటకు రావడానికి ఉపయోగపడే వాస్ డిఫెరెన్స్ మరియు వృషణాలకు రక్తసరఫరా చేసే రక్తనాళాలు అన్నీ కూడా కలిసిపోయి ఉన్నాయి. వాటి మధ్యలో ఆడవాళ్ళ కి సంబంధించిన అపరిపక్వ గర్భాశయం మరియు ట్యూబ్ లాంటి నిర్మాణాలు కూడా కలిసి ఉండటం పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్నా, అత్యంత జాగ్రత్తగా ఒక వృషణాన్ని, దానికి ఉండే రక్తనాళాలు, వాస్ డిఫెరెన్స్ విడిగా చేసి ఎడమ వృషణం ఎడమ వృషణంలో మరియు కుడి వృషణం కుడి వైపు వృషణం లో పెట్టడం జరిగింది. ప్రస్తుతానికి అన్నీ బాగానే ఉండడంతో బాబును డిశ్చార్జి చేశాం భవిష్యత్తులో సర్వసాధారణంగా అతడి రెండు వృషణాలూ బాగానే పనిచేస్తాయి. అయితే ఒకదాన్ని లాగి ఎడమవైపు పెట్టడంతో భవిష్యత్తులో ఒకవేళ అది పనిచేయకపోయినా, కుడివైపు వృషణం బాగానే పనిచేస్తుంది. అందువల్ల బాబు పెద్దయిన తర్వాత వీర్యం ఉత్పత్తికి గానీ, సంతాన సాఫల్యతకు గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆడవారికి సంబంధించిన నిర్మాణాలు అపరిపక్వంగా ఉండడం వల్ల ఎటువంటి స్త్రీ లక్షణాలు బాబుకి రావు. ఇటువంటి కేసులు ఒక్కటిలో 4 మిలియన్ల మగపిల్లల్లో వస్తాయి మరియు ఇప్పటి వరకు కేవలం 300 కేసులు రికార్డు చేసారు. ఇవి సాధారణంగా అడ్డుకున్న హెర్నియాగా కనిపిస్తాయి. స్కానింగ్ లో కూడా ఒకోసారి తెలియకపోవచ్చు అని డాక్టర్ సాయి ప్రసూన వివరంచారు.

# విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుంది

**కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండబోతున్నాయి**
**రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**





కర్నూలు, జూలై 10 (శ్రీచక్ర): విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం 2.0 సందర్భంగా కర్నూలు టౌన్ మోడల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తుని నిర్ణయిస్తుందని, విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకునే కోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని వారికి ఇష్టం లేని విషయం లో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకొని పాఠశాలల్లో తమ పిల్లల చదువు , వ్యవహారం ఏ విధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని తద్వారా పిల్లల కు కావలసిన సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫార్మ్ ,బ్యాగులు, పుస్తకాలు,షూస్మొదలగునవినాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకొని అందిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఇదే స్కూల్లో తల్లికి వందనం కార్యక్రమం కింద 97% తల్లుల ఖాతాల్లో నగదు విజయవంతంగా జమ చేయడం జరిగిందని, మిగిలిన 3% సమస్యలు ఆధార్,ఖాతాసంబంధితలోపాలవలన తలెత్తాయని,వాటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ సొమ్ము తల్లిదండ్రులు విద్యార్థుల కొరకే ఖర్చు చేయాలని వేరే విధంగా వాడుకో రాదని తల్లిదండ్రులను కోరారు. ఈ పాఠశాలలో గత సంవత్సరం దాదాపు 920 మంది విద్యార్థులు ఉండగా కూటమి ప్రభుత్వం చర్యల వలన ఈ సంవత్సరం దాదాపు 1150 మందికి చేరిందని ఇంకా అడ్మిషన్స్ కావాలని కోరుతున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు గట్టి పోటీని ఇచ్చేలాగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. మా తండ్రి చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఈ పాఠశాలలో దాదాపు 22 గదులు, మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఆడిటోరియం నిర్మాణం చేయించారని తెలియజేశారు.ఈ సమావేశంలో పిల్లలు చేసిన నృత్య రూపకం అందర్నీ ఆకర్షించింది.ఈ సందర్భంగా మంత్రి టైక్వాండో పోటీలో మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం మరియు సమాజం పై బాధ్యత వహించడానికి గాను మొక్కలను పంపిణీ చేసి వారు ఇంటిదగ్గర మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను వారికి అప్పగించారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ మౌనిక రెడ్డి ఎంఈఓ లు సునీత , ఓంకార్ యాదవ్, హెడ్మాస్టర్ ప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మెగా టీచర్స్ పేరెంట్ సమ్మేళనం 2.0 లో మంత్రి టి.జి.భరత్అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్ టీచర్స్ మెగా ఆత్మీయ సమ్మేళనం 2.0 లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఇదే కాలేజీలో నేను మా సోదరి ఇంటర్మీడియట్ పూర్తి చేశామని తెలియజేశారు.ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విషయంలో అనేక నిర్ణయాలు తీసుకుంటూ పరిశ్రమలు నెలకొల్పే చర్యలు చేపడుతూ ఉందని, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఉద్యోగాలు సాధించే ఇతర శిక్షణలను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.99% మార్కులు సాధించామని సంతృప్తి చెందరాదని ఉద్యోగాల కోసం అదనంగా అవసరమైన కోర్సులు చదవాలని , అవసరమైన శిక్షణ పొందాలని అప్పుడే కోరుకున్న విధంగా భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

# జనసేన పార్టీ నాయకులు సీపీఎం పార్టీలో చేరిక







జీలుగుమిల్లి జులై 10 ( శ్రీ చక్ర)సిపిఎం పార్టీ రాష్ట్ర బృందం పర్యటన సందర్భంగా మండలం లోని జనసేన పార్టీ కి చెందిన పలువురు నాయకులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పార్టీ కండువా వేసి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, కార్యవర్గ సభ్యులు సిరిబత్తుల సీతారామయ్య,కారం.భాస్కర్, సి హెచ్ కొండలరావు, గుడెల్లి.వెంకట్రావు, కారం. నాగ, డి. జానకిరామిరెడ్డి,బిక్కిన వీర సత్యం,నిర్మల,బోడెమ్మ, మల్లు దొర తదితరులు పాల్గొన్నారు..

## వెల్దుర్తి అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా జరిగింది జరిగింది.



వెల్దుర్తి జూలై 10( శ్రీ చక్ర ): వెల్దుర్తి పట్టణంలో అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయుడు ప్రధానాచార్యులు .రాము. ఈసమావేశంలో తల్లిదండ్రుల పిల్లలు కు పిల్లల భవిష్యత్తు గురించి డ్రగ్స్ గురించి సైబర్ నేరాల గురించి తల్లిదండ్రులకు విద్యార్థులకు టైం వేస్ట్ చేయకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులు కు మంచి పేరు తేవాలని ఉపాధ్యాయుడు రాము చెప్పడం జరిగింది ముఖ్యఅతిథులు ఉపాధ్యాయులు లక్ష్మి, గిరి, పాల్గొన్నారు

## రాఘవుడి సన్నిధిలో ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి



మంత్రాలయం , జూలై 10,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి గురువారం సాయంత్రం వచ్చారు. వీరికి మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి , మంత్రాలయం బీజేపీ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి లు స్వాగతం పలికారు.వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కనిగిరి నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో ప్రముఖ నేతల పూజలు

మంత్రాలయం, జూలై 10,(శ్రీచక్ర) : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో ప్రముఖ నేతలు గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి వేర్వేరు సమయాల్లో గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు లోని గోకుల్ ఎం. ఎస్. రామయ్య ఫౌండేషన్ వారు శ్రీ మఠానికి రెండు బ్యాటరీ వాహనాలను విరాళంగా అందజేశారు. వీటికి పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి తో కలిసి టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి పూజలు చేపట్టి శ్రీ మఠం ముందు భాగంలోని కారిడార్ లో కొంత దూరం ప్రయాణించారు. అనంతరం పుష్కరిణి నిర్మాణ పనులను పరిశీలించిన పీఠాధిపతి వివరాలను వెల్లడించారు. అంతకు ముందు వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ఆహ్వాన పలికారు. వీరితో పాటు వైస్సార్సీపీ నేతలు ఆర్. పురుషోత్తం రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలి...,

### విద్యార్థుల తల్లిదండ్రులుతో మాట్లాడుతున్న టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు మర్రి.అనీల్....

కోట జూలై 10 (శ్రీ చక్ర): కోట మండలం కోట హరిజనవాడ ఎమ్ పి పి ఎస్ - కోట -ఎస్సీ పాఠశాల నందు తల్లిదండ్రులు ఉపాధ్యా యులు మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు మర్రి అనీల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ కోట ఎమ్ పి పి ఎస్ ఎస్సీ స్కూల్ చైర్మన్ మర్రి. లీలావతి,హెడ్మాస్టర్ హరినాథ్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రుల ౦,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిది : గా పాల్గొని,కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో “ తల్లికి వందనం” ప్రభుత్వ విద్యలో అనేక పథకాల ద్వారా విద్యా ప్రమాణాలు అహర్నిశలు శ్రమిస్తున్న ఏపీ విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కృషిని తల్లిదండ్రులకు మర్రి.అనిల్ క్షుణ్ణంగా వివరించారు.అదేవిదంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులు సౌకర్యాలు విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలని,పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాట వేస్తుందని అన్నారు.అంతేకాకుండా స్కూలుకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్కూల్ యాజమాన్యానికి మర్రి అనీల్ హామీ ఇచ్చారు.కోట హరిజనవాడ లో ఎమ్ పి పి ఎస్ కోట -ఎస్సీ మెర్జింగ్ వలన విద్యార్థులు దూర ప్రాంతాల వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు 3,4,5 తరగతులు తరలించవద్దని పేర్కొన్నారు, నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలియజేశారు.తల్లికి వందనం పేరుతో ఎంత మంది చదువుతుంటే అంతమందికి




డబ్బులు వేయడం జరిగిందన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను స్కూలుకు పంపించి మంచి ఉన్నత స్థితిలో చూడాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎమ్ ఎల్ హెచ్ పి సంధ్యా రాణి,ఏ ఎన్ ఎమ్ సంపూర్ణ,దారా. రమేష్,ఆశా వర్కర్లు,తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ వేస్టును బయోమైనింగ్ పద్ధతి ద్వారా నిర్మూలిస్తాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



సూళ్లూరుపేట,జులై10(శ్రీచక్ర):డంపింగ్ యార్డ్ వేస్టును బయోమైనింగ్ పద్ధతి ద్వారా నిర్మూలిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం రాత్రి సూళ్లూరుపేట పురపాలక సంఘము పరిధిలో జాతీయ రహదారి సమీపంలో గల డంపింగ్ యార్డ్ ను రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు ఇతర మండల స్థాయి అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ,సూళ్లూరుపేట టౌన్ లోని డంప్ యార్డ్ ఈ పట్టణానికి ఒక మచ్చలాగా మారిందన్నారు.ఈ డంప్ యార్డ్ కాలంగి నది వెంబడి సుమారుగా 25 సంవత్సరాల నుంచి ఇక్కడ వేయడం మొదలుపెట్టారన్నారు. అది రోజు రోజు పెద్దదైపోయి, ఇప్పుడు పట్టణానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంటైర్ లెగసీ డంపింగ్ బయోమైనింగ్ అనే పద్ధతిలో అంటే ఇక్కడ క్యాంప్ సైట్ లోనే మొత్తం వేస్ట్ ని కూడా ప్రాసెస్ చేసుకుని, కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసుకెళ్లి, మొత్తం అంతా కూడా చిన్న చిన్న పార్టికల్స్ గా చేసి, దాన్ని తిరిగి ఎరువుగా మార్చే ప్రక్రియను బయో మైనింగ్ అంటామన్నారు.ఇక్కడ సుమారుగా 40,000 పై చిలుకు టన్నుల లెగసీ డంప్ వేస్ట్ ఉంది. ఈ 40,000 టన్నులని కూడా రోజుకి 850 నుంచి 1,000టన్నులు చొప్పున చేస్తూ,ఆగస్ట్ చివరినాటి కల్లా పూర్తిగా ఈ డంప్ సైట్ ను మొత్తం కూడా తొలగిస్తామన్నారు.రోజు వారి వచ్చే 20,25 టన్నులు సూళ్లూరుపేట మున్సిపాలిటీ నుంచి వస్తుందని,. దానికోసం ఊరికి సుమారుగా 7, 8 కిలోమీటర్ల దూరంలో ఆల్టర్నేట్ సైట్ కూడా గుర్తించామన్నారు. ఆల్టర్నేట్ సైట్ లో కూడా వచ్చే 10 రోజుల తరువాత నుంచి అక్కడ డంప్ చేసుకోవడం మొదలు పెడతామన్నారు.మొత్తానికి వచ్చేఆగస్టు నెల చివరి కల్లా ఈ డంప్ మొత్తం క్లియర్ అయిపోయి,సూళ్లూరుపేట టౌన్ కు ఈ డంప్ నుంచి పూర్తిగా విముక్తి కలుగుతుందన్నారు.ఇక్కడ మంచి పార్క్ కూడా ఏర్పాటు చేయమని మున్సిపల్ కమిషనర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.డంప్ తొలగించి కాలంగి రివర్ ని కూడా రక్షించుకునే పరిస్థితి. ఏర్పడుతుందన్నారు.కొత్త డంప్లో రోజు వారి చెత్త వేయడం వల్ల కూడా చాలా వరకు అది బర్నింగ్ అయ్యి పొగ కూడా వస్తుందని,చాలా కాలుష్యం కూడా సిటీలో వస్తుందన్నారు. ఒకవైపు కూతవేటు దూరంలో శ్రీ సిటీ ఇంటర్నేషనల్ కంపెనీస్, బ్రాండ్స్ అన్నీ పెట్టుకుని,ఇలాంటి పరిస్థితులు సూళ్లూరుపేట టౌన్ లో ఉండటం సరైంది కాదన్నారు.ఇందు కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ బయో మైనింగ్ పద్ధతి ద్వారా లెగసీ డంపులు అన్నీ కూడా క్లియర్ చేస్తుందన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లెగసీ వేస్ట్ నిర్వహణ పనులు పురోగతిని జిల్లా కలెక్టర్ వారికి స్వయంగా నివేదించారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట,ఆర్డీవో కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ చెన్నయ్య,తహశిల్దార్ పి.గోపీనాథ్,ఇతర అధికారులు,జిగ్మా కంపెనీ కు సంబంధించి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలు మారలేదు.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్





కర్నూలు, జూలై 10 ( శ్రీచక్ర): ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైఎస్సార్సీపీ నేతలు ఇంకా మారలేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్‌లోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్లి వీటన్నింటిని వివరించి ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి గురించి అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మరో రెండు మూడు దశాబ్దాలు ఇలాగే కొనసాగితే దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ ఉంటుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం వైఎస్సార్సీపీ పార్టీ నాయలకులకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నప్పటికీ ఆయన ఇంకా వాటిని సమర్థించుకోవడం తగదన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ ఎవరో ఏదో మూలన చెప్పిన వ్యాఖ్యలను పట్టుకుని దాన్నే పెద్దగా చూపిస్తూ సాక్షి పేపర్‌లో, ఛానెల్‌లో వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సాక్షి పేపర్‌ను, ఛానెల్‌ను బ్యాన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్పొరేటర్ విజయ్ లక్ష్మీ, వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



అన్నవరం , జూలై 10 ( శ్రీచక్ర ) : గురు పౌర్ణమిని పురస్కరించుకుని అన్నవరం గ్రామం సుబ్బరాయపురంలో ఉన్న దత్తాత్రేయుని ఆలయం లో శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య ధార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. బ్రహ్మ,విష్ణు,మహేశ్వర త్రిమూర్తి స్వరూపంగా కీర్తించే గురు దత్తాత్రేయ స్వామివారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని అందంగా అలంకరించి పురుషసూక్త విధానంగా బిల్వ పత్రి సుగంధ భరిత పుష్పాలతో సహస్ర నామ పూజ చేసి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. అనంతరం భక్తులతో సామూహికంగా సిద్ధ మంగళా స్తోత్ర పారాయణ చేయించి ప్రసాద వితరణ చేశారు. దత్తునకు అత్యంత ప్రీతికరమైన అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం లో భాగంగా 800 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రదోషకాలంలో దత్తునకు పూజలు చేసి పంచ హారతిసేవ ,పల్లకీ సేవ , దత్త నామ సంకీర్తన , పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు మహేంద్రవాడ సత్య సాయి జగదీష్ శర్మ , భమిడిపాటి రామకృష్ణ , వారణాశి సుబ్రహ్మణ్యం, భమిడిపాటి కిషోర్ శర్మ , తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించారు.

## ప్రవచనకర్త చాగంటి సత్కరించిన ఏపీ బిజెపి అధ్యక్షులు.



కాజులూరు, జూలై 10( శ్రీచక్ర)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ దంపతులు వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని గురుపూజోత్సవం సందర్భంగా ప్రముఖ ప్రవచన కర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ డా! చాగంటి కోటేశ్వరరావు ని సత్కరించి వారి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ చాగంటి వారితో అనేక ఆధ్యాత్మిక విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత , రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పాల్గొన్నారు.

# పరుపుల కంపేనీలో భారీ అగ్ని ప్రమాదం

ఏలూరు ,నగరంలో సుస్మిత ఎంటర్ప్రైజెస్ అనే పరుపులు తయారీతోపాటు పరుపులలో వినియోగించే ఫోమ్ తయారీ కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆ ప్రాంతమంతా దట్టమైనపొగతో చీకట్లు అలముకున్నాయి అటు పోలీసులు ఇటు ఫైర్ సిబ్బంది మూడు గంటల పాటు శ్రమ నోర్చి ఎట్టకేలకు మంటలను అదుపుదల చేశారు. పూర్తిగా ఆస్తి నష్టం పై ఇంకా ఫైర్ సిబ్బంది పోలీసులు ఒక అంచనాకు రాలేదు. ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఏలూరు వన్ టౌన్ సిఐ సత్యనారాయణ ఫైర్ సిబ్బంది సంయుక్తంగా ఈ మంటలను అదుపు చేసే ప్రక్రియలో పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించారు ఎట్టకేలకు మంటలను అదుపుతాలు చేశారు. ఒక్కసారిగా పొగ అలముకోవడంతో స్థానిక ప్రజలు ఊపిరాడక ఇబ్బందిపడ్డారని స్థానికులు తెలియజేశారు. ఒకసారి గా ఫైర్ యాక్సిడెంట్ కావడం మంటలు చెల్లారేగడం అలాగే పొగ అలముకోవడం భారీ శబ్దాలతో పేలుళ్లు రావడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. చివరికి మంటలను అదుపుగా చేసి పరిస్థితులు చక్కబెట్టినందుకు అటు పోలీసులకు ఇటు ఫైర్ సిబ్బందికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.కెమికల్ ఎక్స్పోర్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయ లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయ అన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతుంది. ఫైర్ యాక్సిడెంట్ జరిగిన సమయంలో పని వారు ఇంకా ఎవరు పనికి రాకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని ప్రజల భావిస్తున్నారు. ఫోమ్ తయారీ వినియోగించే కెమికల్స్ కంపెనీకి బుధవారం వచ్చే చేరుకున్నాయి అయితే వాటిని బయట ఉంచకుండా ఏసీ లోనే ఉంచాలని యజమాని ఇచ్చిన ఆదేశాలను సెక్యూరిటీ గార్డ్ పాటిస్తూ ఏసీ ఆన్ చేసి వచ్చిన కొద్ది సేపటిలోనే పెద్ద మంటలు అలముకున్నాయని ఒకసారిగా పొగ అలముకుందని సెక్యూరిటీ గార్డ్ చెప్తున్నాడు

# రాష్ట్రంలో మరో రికార్డు సాధనకు రంగం సిద్ధం

అమరావతి,గురువారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0.. ఒకేరోజు రెండు కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం జరిగాయి. సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి గిన్నిస్ బుక్ రికార్డు దక్కే అవకాశం.. పాఠశాలల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లు చేసారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పీటీఎం 2.0 నిర్వహించారు. విద్యార్దులు తమ తల్లుల పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.




# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ

**పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**
**విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి**
**జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి**
**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**




వెల్దుర్తి జూలై 10 (శ్రీ చక్ర) : తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగే విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.. తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఆ కష్టాన్ని గుర్తుంచుకుని, బాగా చదివి, మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని వారికి ఆసరా గా నిలవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.. పదవ తరగతి మొదటి మెట్టు అని, ఇందులో మంచి మార్కులు సాధించి, అదే ప్రేరణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలో మంచి ప్రవర్తనతో మెలగాలని, బాగా చదువుకోవాలని, తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలని, ఇవన్నీ ఆచరిస్తే విలువ, గౌరవం పెరుగుతుందని హితవు పలికారు. పక్క వారితో పోల్చుకుని, తాను బాగా చదవలేమని న్యూనతా భావంతో ఉండొద్దని, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని కలెక్టర్ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు... కనీస నైపుణ్యాలను సాధించడం పై దృష్టి పెట్టాలని, చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు..తామంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్ళమే అని, తాను కూడా రెసిడెన్షియల్ స్కూల్ లో చదివానని కలెక్టర్ గుర్తు చేశారు..ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు..ఉపాధ్యాయుల బోధనతో, ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని స్ఫూర్తిగా పెట్టుకుని, పోటీ తత్వాన్ని పెంచుకుని, తమలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు..పాఠశాలలో ఉన్న సమస్యలను ఒక నెల లోపు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలిస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?ఈరోజు ఎంతమంది హాజరు అయ్యారు?ఎన్ని సెక్షన్ లు ఉన్నాయి? ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారు అని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత ఖచ్చితంగా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ను ఆదేశించారు.. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశంలో కూర్చుని పరిశీలించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున , బీసీ సంక్షేమ గృహం సరిపోవడం లేదని అదనంగా మరో బీసీ సంక్షేమ వసతి గృహం కావాలని, నీటి సమస్యను పరిష్కరించాలని హెడ్ మాస్టర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం వంట గదిని పరిశీలిస్తూ కోడి గుడ్లు నాణ్యతగా ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...6 వ తరగతి చదువుతున్న మానస అనే అమ్మాయి 2 రోజుల క్రితం కొత్తగా హాస్టల్ జాయిన్ అయ్యాయని ఏడుస్తుంటే కలెక్టర్ ఆ అమ్మాయిని ఓదార్చి, చాక్లెట్ ఇచ్చి, బాగా చదువుకోవాలని, తల్లితండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు.. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివృద్ధి గురించి పాస్పోర్ట్ లో రికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు..పూర్వపు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు కైవసం చేసుకున్న మేఘన, లావణ్య, తనిష్క 10 వ తరగతిలో ఏ విధంగా మార్కులు సాధించాలని, మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు.. పోలీస్ అధికారులు గంజాయి, డ్రగ్స్ వాడకం, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు...విద్యార్థుల తల్లిదండ్రులు మ్యూజికల్ చైర్స్,కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు..సమావేశంలో మాజీ ఎంపీపీ ఒ.ఇజ్ఞానేశ్వర్ గౌడ్, డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలుగు దీసేలా చెప్పేదే పేరెంట్స్ మేట్

**మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ**



కాజులూరు జూలై 10 (శ్రీచక్ర)విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకను వెలుగు దీసేలా తెలియజెప్పే కార్యక్రమమే పేరెంట్స్ మీటూ అని కాజులూరు మండలం బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే 2.0 కార్యక్రమం మంజేరు గ్రామంలో పండుగలా జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులకు అనుసంధానం చేసి, తమ పిల్లలను వైవిద్య బరితంగా, వారిలో ఉన్న సృజనాత్మక వెలుగు తీసేలాగా తల్లిదండ్రులకు తెలియచెప్పే కార్యక్రమం మెగా పేరెంట్స్ డే, అని మండల అధ్యక్షులు అన్నారు, ఇలాగ పేరెంట్స్ తో సమావేశం నిర్వహించి వారు సూచనలమేరకు పిల్లలకు విద్యాభ్యాసం చేయడం ఉపాధ్యాయులు చాలా ఆనందంగా స్వీకరిస్తున్నారని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చాలా బలమైనది, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, కాజులూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో, జిల్లా పర్యావరణ పరిరక్షణ కో కన్వీనర్ సలాదివీరబాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా ఉచితంగా విద్యార్థులకు అందించే బుక్స్ మెటీరియల్ ని పరిశీలించి ఈ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి, ఉత్తీర్ణులై ప్రతిభను చాటుకునేలా ఉంటుందని అన్నారు, అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు, గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, గండి బాబ్జి యాళ్ల రవికుమార్, బొడ్డు వీర కృష్ణ ,కూటి రంజిత్ కుమార్, పెంటపాటి పెద్దరాజు, పడాల పాండురంగ, యాళ్ల సత్తిబాబు, బండారు సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## విద్యా వ్యవస్థను సమూలంగా తీర్చేదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...!

**రత్నంపేటలో పండుగలా మెగా పేరెంట్ టీచర్స్ మీట్.**
**అవసరమైన ప్రాథమిక అవసరాలు త్వరలో తీరుస్తాం.**
**విద్యార్థులతో మమేకమైన మంత్రి సుభాష్ .**




రామచంద్రపురం, జూలై 10(శ్రీచక్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ మంత్రి వాశంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలో ఒక పండుగలా కొనసాగింది. ఈ మేరకు గురువారం మంత్రి సుభాష్. రామచంద్రపురంలో రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు . ఈసందర్భంగా మంత్రి సుభాష్ విద్యార్థులతో మమేకమై వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను స్కూల్ విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆకుల తారకేశ్వర్ అనే ఏడవ తరగతి విద్యార్థిని వేదిక పైకి పిలిచి మంత్రి మీ స్కూల్లో పరిస్థితిలు ఎలా ఉన్నాయి అని అడగగా అన్ని బాగున్నాయి సార్ యూనిఫాం నచ్చింది , బుక్స్ ఇచ్చారు ,మధ్యాహ్నం భోజనం కూడా బాగుంటుంది మా అమ్మ అకౌంట్లో ప్రభుత్వం వేసిన డబ్బులు కూడా పడ్డాయి సార్ అంటూ చిరునవ్వుతో ధైర్యంగా వివరించాడు. దీనికి మంత్రి సుభాష్ స్పందిస్తూ ఎంత సొమ్ము మీ అమ్మగారి అకౌంట్లో పడ్డాయి ?అని ప్రశ్నించగానే 13 వేలే పడ్డాయి సార్ అంటూ చురుగ్గా జవాబు ఇచ్చాడు. అదేంటి 15 వేలు పడాలి కదా? మిగిలిన 2 వేలు ఎవరు తీసుకున్నారు నేనా? మంత్రి లోకేషా అని నవ్వుతూ ప్రశ్నించడంతో ఆ విద్యార్థి స్కూల్ డెవలప్మెంట్ కి తీసుకున్నారు సార్ అంటూ గడుసుగా సమాధానం చెప్పి అందరిని ఆశ్చర్యానికి గురి చేశాడు.పర్లేదు అన్ని విషయాలు బానే తెలుసుకున్నావు అంటూ మంత్రి సుభాష్ ముసి ముసిగా నవ్వుకున్నారు.దీంతో పక్కనే ఉన్న రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ఆవిద్యార్థిని అభినందించారు. అనంతరం మంత్రి సుభాష్ విద్యార్థుల మధ్యలోకి వెళ్లి నేలపై కూర్చొని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మంత్రి సుభాష్ ప్రజలకు చేస్తున్న ఆర్థిక పరమైన సేవలుపై ఆయన ఎదుట మాట్లాడడంతో మంత్రి మురిసి పోయారు ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను సమూలంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు .బరువైన బస్తాలపై భారాన్ని తగ్గించేందుకు, ఇప్పుడే ప్రారంభించిన కొత్త విధా నంలో అన్ని భాషల పాఠ్యాంశాలను ఒకే పుస్తకంలో పొందుపరిచి, అలాగే భౌతికంగా శాస్త్రం, జీవ శాస్త్రం వంటి సబ్జె క్టులను సెమిస్టర్ పద్ధతిలో చక్కగా రూపొందించారన్నారు . విద్యార్థులకు నాణ్యమైన అభ్యాసం తక్కువ బరువుతో ఎక్కువ విజ్ఞానం. అందించడానికి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందన్నారు.ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫాంలు, బెల్ట్, టైతో పాటు, ఆకర్షణీయ మైన పుస్తకాలు, నోట్ బుక్స్ అందించడం జరుగుతోంద న్నారు. విద్యా హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంతో పాటుగా మన విద్యామిత్ర కిట్లకి రాజకీయ నాయకుల పేర్లు కాకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప విద్యావేత్తల పేర్లు పెట్టడం జరిగింద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ ప్రేరణ కాదనీ విద్యా ప్రేరణే మాత్రమే ఉండాలని ఆయన ఈసంధర్భంగా స్పష్టం చేశారుడొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన పోషక విలువలతో కూడిన భోజనం అందించడానికి స్థానిక అవసరాలను బట్టి బియ్యం, కూరగాయలు, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.తల్లికి వందనం అనే పవిత్రమైన కార్యక్రమం ద్వారా, ప్రతి తల్లి ఖాతాలో రూ.13,000 డబ్బులు నేరుగా జమ చే స్తున్నారన్నారు అదనంగా అభివృద్ధి కార్యక్రమాల కోసం మిగిలిన రూ.2,000ను అందిస్తున్నామన్నారు తల్లికి గౌరవం మాత్రమే కాదనీ, భవిష్యత్తు విద్యకు పెట్టుబడి కూడా అన్నారువేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు పూర్తిచేసి, డీఎస్సీ నిర్వహించి, విద్యార్థుల ఉపాధ్యాయుల కొరత అన్ని పోస్టులను నింపే చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలోనే మన పాఠశాలలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసామన్నారు.ఈ విజయాల్లో మీ అందరి భాగస్వామ్యం ఎంతో గొప్పదనీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పిల్లలు అంతా కలిసి నడిచి తేనే భవిష్యత్తు వెలుగులోకి వస్తుందన్నారు . విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి టీచర్స్ పనితీరు, హైస్కూల్లో ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. దీంతో ఇక్కడకు మంత్రి సుభాష్ రాకతో ఈకార్యక్రమం బుధవారం ఉత్సాహ భరితంగా విన్నూత్న రీతిలో జరిగింది. ఈకార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలి శెట్టి చంద్రశేఖర్, టిడిపి నాయకులు మేడిశెట్టి శేషారావు, జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కెవిఆర్ రాజు, ఎం ఈ ఓ లు వీర్రెడ్డి, నాగేశ్వరి లు,హెచ్ఎం వి .సుబ్బారావు, ఇన్చార్జి హెచ్ఎం ఎన్ .ఎస్. పద్మావతి ,విద్యార్థులు, తల్లిదండ్రులు.తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలి




కాజులూరు, జూలై 10( శ్రీచక్ర)ప్రతి విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని తమ తమ ఆసశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాజులూరు కాలేజీలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్?రు.విద్యా హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంతో పాటుగా మన విద్యామిత్ర కిట్లకి రాజకీయ నాయకుల పేర్లు కాకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప విద్యావేత్తల పేర్లు పెట్టడం జరిగింద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ ప్రేరణ కాదనీ విద్యా ప్రేరణే మాత్రమే ఉండాలని ఆయన స్పష్టం చేశారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన పోషక విలువలతో కూడిన భోజనం అందించడానికి స్థానిక అవసరాలను బట్టి బియ్యం, కూరగాయలు, పోషకాహారం అందేలా అన్ని విధాల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పిల్లలు అంతా కలిసి నడిచి తేనే భవిష్యత్తు వెలుగులోకి వస్తుందన్నారు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాగూర్, ఎంపీపీ మాత భారతి మురళి, బిజెపి సీనియర్ నాయకులు సలాది వీరబాబు, యాళ్ళ రవి, నీటిసంఘం అధ్యక్షులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే చిత్తూరు అభివృద్ధి సాధ్యం

**చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మారుస్తాం**
**అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతాం**
**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు జూలై 10,కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని ఉద్ఘాటించారు.చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్..., చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ, భాస్కర హోటల్ సమీప రోడ్డైన చిత్తూరు రహదారి మార్గాల విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియాతో మాట్లాడారు. ఏ ప్రాంతమైన రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే అది ప్రగతి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విషయాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు సర్వతో ముఖాభివృద్ధే.. తమ ప్రథమ కర్తవ్యంగా గుర్తెరిగి.. ,అహర్నిశలు శ్రమిస్తున్నట్టు ఎంపీ , ఎమ్మెల్యే చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, యువరాజుల నాయుడు,మాజీ కార్పొరేటర్ ఆనంద్ బాబు, కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 165 భూసేకరణలో భాగంగా ఉండి మండలం పెద్ద పుల్లేరు రైతుల అభ్యంతరాల పరిష్కారం
### ... .. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం జూలై 10 శ్రీ చక్ర.జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా ఉండి మండలం పెద్ద పుల్లేరు గ్రామం రైతులు లేవనెత్తిన అభ్యంతరాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం జాతీయ రహదారుల అధికారుల సమక్షంలో విచారణ చేపట్టడం జరిగింది. భూసేకరణపై జూన్ 14న అభ్యంతరాలు గడువు ముగియడంతో, ఆ గ్రామం నుండి అందిన ఐదు మంది రైతులు అభ్యంతరాలపై గురువారం విచారణ చేపట్టారు. ముఖ్యంగా మూడు అంశాలపై రైతులు అభ్యంతరాలను వ్యక్తపరచగా వీటిని ఎన్.హెచ్ అధికారులు పరిష్కరించేందుకు రైతులకు హామీ ఇవ్వడంతో రైతుల అభ్యంతరాలను ఉపసంహరించుకుని, భూ సేకరణకు ఆమోదం తెలిపారు. చెరువులు, సాగునీటి కాలువలు మధ్య నుండి రహదారి వెళితే ఇరువైపులా అనుసంధానికి డక్ట్ ల ఏర్పాటుకు ఎన్.హెచ్ అధికారులు అంగీకారం తెలిపారు. అలాగే అలైన్మెంట్ ఏ సర్వే నెంబర్ నుండి వెళ్తుంది అనే వివరాలను రైతులు కోరగా, త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అందజేస్తామని తెలిపారు. ఎక్కడైనా అవసరమైన చోట అండర్ పాస్ లు, జంక్షన్లు నిర్మించి ఇవ్వడానికే ఎన్ హెచ్ అధికారులు ఆమోదం తెలిపారు. ఈ విచారణలో ఎన్.హెచ్ ఈఈ సంజీవ నాయుడు, డిఇ శ్రీనివాస్, పెద్ద పుల్లేరు రైతులు, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సిహెచ్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నవరం “ శ్రీ మరిడమ్మ అమ్మవారికి “ సారె సమర్పణ





అన్నవరం , జూలై 10 ( శ్రీచక్ర ): అన్నవరం గ్రామం స్థానిక వెలమపేటలో కొలువై ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాడమాసం సందర్భంగా గురువారం నాడు “ శాకాంభరీ “ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 11 గంటలకు వెలమ ఆడపడుచులందరూ సారె ని పసుపు, కుంకుమ, గాజులు, చీర, రవిక, పండ్లు, పువ్వులు, వివిధ రకాల తీపి పదార్థాలను సమర్పించారు. ముందుగా అమ్మవారికి ప్రతీ ఇంటినుంచి కళాశాలతో గ్రామంలో గల పురవీదుల గుండా అమ్మవారి నామసంకీర్తనలతో దేవాలయం వద్దకు మహిళలందరూ చేరుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులతో పాటు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వెలమపేటకు మరిన్ని పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కమిటీ సభ్యులను అభినందించారు.



# విద్యలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పాత్ర కీలకం
## మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ లో సిఇఓ





కాజులూరు, జూలై 10( శ్రీచక్ర)విద్యలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులదే కీలకపాత్రని జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు బుధవారంమెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి కాజులూరు మండలం జగన్నాదగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తల్లిదండ్రులకు విద్యపై అవగాహన పెంపొందించేందుకు ఈకార్యక్రమంలో ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు అధిక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు విద్యార్థులను టీవీలు, సెల్ఫోన్లకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదేనని ఆయన స్పష్టం చేశారు. పిల్లలు చదువుకునే సమయంలో ఇంట్లో టీవీలు ఆపివేయాలని, చదువు ఒక్కటే నిజమైన ఆస్తి అని, అది ఎప్పటికీ పోదని పేర్కొన్నారు. కాజులూరు ఎంపీడీవో జె .రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యత క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా మెలగాలని విద్యార్థులకు సూచించారు.స్కూల్ సంబంధించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు కనీస విద్యాబుద్ధులు నేర్పితే స్కూల్లో తాము తల్లిదండ్రులు పట్ల ఎలా మెలగాలి గురువులు పట్ల ఎలా గౌరవంగా ఉండాలి సమాజంలో ఏ విధంగా మెలగాలి అనే దానిపై విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి పౌరుడిగా తీర్చిదిద్దే బాధ్యత గురువులుగా తమ బాధ్యతని అన్నారు .అలాగే ప్రతి విద్యార్థి తమ బాధ్యతగా కనీసం మూడు మొక్కలైన నాటి వాటి సంరక్షణ బాధ్యత కూడా వహించి వారితో పాటు అవి కూడా పెరిగే విధంగా బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచించారు . అనంతరం గ్రామంలో కొన్ని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయబడిన కుటుంబాలను ఎంపీడీవో జె. రాంబాబుతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తామంతా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి రాబోయే తరానికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తామని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేయించారు.

## పశ్చిమ గోదావరి జిల్లా, వేండ్ర గ్రామంలో గల శ్రీ భూపతిరాజు సుబ్బ తాతరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన “మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్” కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నాగరాణి,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,.

**×విద్యార్థులు మొబైల్ వినియోగానికి దూరంగా ఉంటూ, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకుని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ..**





భీమవరం జూలై 10 శ్రీ చక్ర. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేంఢ్ర గ్రామంలోని శ్రీ భూపతి రాజు సుబ్బ తాతరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ......పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, వాటిలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం ( పేరెంట్ టీచర్ మీటింగ్ ) చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు.పిల్లలే దేశ భవిష్యత్తు అని, వారికి విలువలతో కూడిన విద్యను అందించడానికి ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తుందన్నారు. మారుతున్న కాలంలో విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు అందరిలో సున్నితత్వం పెరిగిందని, పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. గతంలో పిల్లలను కొట్టేవారని, ఇప్పుడు అలాంటివి లేవని, మంచిగా మాట్లాడి, ప్రోత్సహించడం ద్వారానే ముందుకు వెళ్లగలమని తెలిపారు.మొబైల్ వ్యసనం పట్ల అందరూ జాగ్రత్తగా చూడాలని, పిల్లలు ఏమి చూస్తున్నారు, ఏమి చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు, టీచర్లు పర్యవేక్షించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, డ్యాన్స్, క్రాఫ్ట్, రీడింగ్, రైటింగ్ వంటి హాబీలు కూడా పిల్లలకు ఉపయోగపడతాయని అన్నారు.ఎవరైనా వ్యసనాలకు బానిసలైతే వారిని బయటకు తీసుకురావడం చాలా కష్టమని తెలిపారు. స్మగ్లర్ల, అసాంఘిక శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, విద్యాలయాల వద్ద పొగాకు ఉత్పత్తులు, ఇతర మత్తు పదార్థాల అమ్మకాన్ని అరికట్టడమే లక్ష్యంగా ”ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్” కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అసాంఘిక శక్తులు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నట్లు మీకు ఏదైనా సమాచారం ఉంటే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని, తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చివరగా, పిల్లలు దేశానికి భవిష్యత్తు అని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపిన మార్గంలో నడిచి, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. చివరిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేసి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# పిల్లలు చదువులు విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**తల్లిదండ్రుల తలరాతలను మార్చే విధంగా పిల్లలు చదువుకుని ప్రయోజకులు కావాలి**
**రాష్ట్ర ప్రభుత్వం విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**
**తల్లిదండ్రులను మించిన దైవం లేదు**
**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**





మొగల్తూరు భీమవరం జూలై 10 (శ్రీ చక్ర)మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం అత్యంత వైభవంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన మెగా పేరెంట్స్, మీట్ కార్యక్రమంకు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వం విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కార్యక్రమం ఒక వేదికగా ఏర్పాటు చేసి పిల్లల చదువుల విషయంలో ఉన్న సమస్యలపై పేరెంట్స్, టీచర్స్ మాట్లాడుకొనుటకు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారాధ్యంలో ఈ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిల్లల చదువులు విషయంలో తల్లిదండ్రులు అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నరసాపురం, మొగల్తూరు మండలాలు తీర ప్రాంతాలు కావడం వలన ఆర్థికంగా ఇబ్బందులు ఎక్కువగా ఉండటం కారణంగా చూపి తల్లిదండ్రులు పిల్లలను పనులకు తీసుకువెళ్లకుండా బాగా చదివించాలన్నారు. తల్లిదండ్రుల తలరాతలను మార్చే విధంగా పిల్లలు కూడా ఉన్నత చదువులను చదువుకోవాలని అన్నారు. చదువుకునే వారికి ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయం అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల ఆదుకుంటుందని తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, పథకములను అమలుచేస్తుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు త్వరలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఇల్లు ఎంత ముఖ్యమో, పాఠశాలలో పిల్లలు ఎలా చదువుతున్నారో, ఎలా ఉంటున్నారో అని తెలుసుకోవడం అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క తల్లి దండ్రులు తరచూ స్కూలుకు వచ్చి మంచి చెడ్డలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు సమయమును కేటాయించాలని అన్నారు. వారి యొక్క విద్యాభ్యాసం ప్రవర్తనపై పరిశీలిస్తూ మార్గదర్శకులు కావాలన్నారు. విద్యార్థులు ఇంటిలో కన్నా పాఠశాలలో ఎక్కువ సమయం ఉంటారని అన్నారు. తల్లిదండ్రులను మించిన దైవము లేదన్నారు. మనకు జన్మనిచ్చి మంచి గుణములను నేర్పి వారు కష్టంలో ఉన్న మనం బాగోవాలని అనుకుంటారని అన్నారు. తల్లికి వందనం సమర్పించుకున్న విద్యార్థులు ఏ స్థితిలో ఉన్న తల్లిదండ్రులను మర్చిపోకూడదని అన్నారు. మీరు చేసినది జీవితాంతం గుర్తుంచుకోవాలని అన్నారు. చదువే ఒక ఆయుధంలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంత డబ్బు ఉన్నా చదువు లేకపోతే సమాజంలో గౌరవం ఉండదన్నారు. బాగా చదువుకున్న వారికి వాటంతట అదే గౌరవం దక్కుతుందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా తీర గ్రామాలలో కొంత వెనుకబాటుతనం ఉన్నప్పటికీ ఇలాంటి ప్రాంతాల నుండి మట్టిలో మాణిక్యాలు పుట్టుకొస్తారని అన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టి పిల్లలను బాగా చదివించండి అని సూచించారు. పిల్లలకు కూడా కష్టపడే తత్వమును అలవాటు చేయాలని అన్నారు. ఆటలతోపాటు చదువు కూడా ముఖ్యమని పిల్లల ప్రతిభను గుర్తించి వారి మనస్తత్వాలను అర్థం చేసుకున్న తల్లిదండ్రులు సక్సెస్ అవుతారని ఆయన అన్నారు. ముందుగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేరెంట్స్ టీచర్స్ తో మాట్లాడారు. విద్యార్థులు, యొక్క తల్లి తండ్రుల టీచర్స్ తో కలిసి పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి యొక్క ప్రవర్తన ఎలా ఉంటుంది, పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రోగ్రెస్ రిపోర్టులో మార్కులు ఎలా వచ్చినాయి, హాజరు ఎంత శాతం ఉంది అని కూడా తల్లిదండ్రులకి టీచర్ ద్వారా వివరించారు. మెగా పేటీఎం ప్రోగ్రాంను విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి మెగా పిటిఎం జిల్లా జాయింట్ కలెక్టర్ వీక్షించారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమక్షంలో విద్యార్థులు తొలి దైవమైన తల్లులకు పళ్లెంలో పాదాలు కడిగి పువ్వులు తో పాదపూజ చేశారు. తల్లిలందరూ వారి పిల్లలపై అక్షతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, తహసిల్దార్ కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సి.హెచ్ త్రిశూలపాని, ఏపీడి పి.సుజాత,ఎంఇఓ1 పుష్పరాజ్యం, ఎఇఓ2 శామ్యూల్ జాన్, ప్రధానోపాధ్యాయులు పి.రామరాజు, గ్రామ సర్పంచ్ అడ్డాల సూరిబాబు, విద్యా కమిటీ చైర్మన్ పొల్లాలు చూడామణి, ఎంపీటీసీ తిరుమణి స్వామి, కర్రీ వీరాస్వామి మహిళా నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఒకసారి వాడిన వంట నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారా?ఇది మీ ఆరోగ్యానికి చాలా హానికరం.సైడ్ ఎఫెక్ట్స్ తెలుసుకోండి



వాస్తవానికి ఒకసారి ఉపయోగించిన వంట నూనెను మళ్లీ ఉపయోగించడం మీ ఆరోగ్యానికి హానికరం. చాలా మంది వంట కోసం ఆవాల నూనె, ఆలివ్ నూనె లేదా శుద్ధి చేసిన నూనెను ఉపయోగిస్తారు, కానీ సరైన మార్గం తెలియదు. ఈ రోజుల్లో అన్ని ఇళ్లలో వంట కోసం నూనె వాడకం వేగంగా పెరుగుతోంది. చాలా ఇళ్లలో, పూరీ, భాజీ లేదా ఏదైనా వేయించిన ఆహారం తర్వాత మిగిలిపోయిన నూనెను మళ్లీ ఉపయోగించడం జరుగుతుంది, ఈ నూనెను తిరిగి ఉపయోగించడం సాధారణం. దాదాపు ప్రతి ఇంట్లో మిగిలిపోయిన వంటనూనెను వాడుతున్నారు. వేయించడానికి ఉపయోగించే నూనెలో కొంత భాగాన్ని ప్రజలు కూరగాయలు, పరాటాలు లేదా ఏదైనా ఇతర వంటకాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కానీ ఒకసారి ఉపయోగించిన నూనెను మరొక ఉత్పత్తి చేయడానికి రీసైక్లింగ్ చేయడం చాలా హానికరం.ఆయిల్‌ను మళ్లీ వేడి చేయడం వీలైనంత వరకు మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాడిన నూనె చల్లబడిన తర్వాత మళ్లీ ఉపయోగించడం వల్ల శరీరంపై హానికరమైన ప్రభావాలు ఉంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నూనెను ఎన్నిసార్లు సురక్షితంగా తిరిగి ఉపయోగించవచ్చనేది అందులో వేయించిన ఆహార రకాన్ని బట్టి ఉంటుంది. ఇది ఏ రకమైన నూనె, ఏ ఉష్ణోగ్రత వద్ద మరియు ఎంతకాలం వేడి చేయబడిందో కూడా ముఖ్యమైనది. నిజానికి ఒకసారి వాడిన నూనెను మళ్లీ ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరం. ఒకసారి వాడిన తర్వాత మిగిలిన నూనెను మళ్లీ ఉపయోగించడం వల్ల కలిగే ప్రభావం గురించి ఇక్కడ తెలుసుకోండి.అధ్యయనాల ప్రకారం, వంట నూనెను మళ్లీ వేడి చేయడం వల్ల విషపూరిత పదార్థాలను విడుదల చేస్తుంది మరియు శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ను కూడా పెంచుతుంది, ఇది వాపు మరియు వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. ఈఊాంఎ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) మార్గదర్శకాల ప్రకారం, నూనెను మళ్లీ వేడి చేయడం ఎల్లప్పుడూ మానుకోవాలి. ఈఊాంఎ ఆహారాన్ని మూడు సార్లు వేయించిన తర్వాత మిగిలిన నూనెను మళ్లీ ఉపయోగించుకూడదు.వంట నూనెను తిరిగి ఉపయోగించడం, ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వద్ద, ట్రాన్స్ ఫ్యాట్‌లు, ఆల్డిహైడ్‌లు మరియు పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు (ఖంఊలు) వంటి హానికరమైన సమ్మేళనాలకు దారితీయవచ్చు. ఈ సమ్మేళనాలు ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా మెదడులో ఆక్సీకరణ ఒత్తిడిని పెంచుతుంది.ఆల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధి వస్తుంది. న్యూరో ఇన్ఫ్లమేషన్, న్యూరో డైజెస్టివ్ రుగ్మతలతో బాధపడుతారు.మీరు ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ ఉపయోగిస్తే, క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. వాస్తవానికి, నూనెను పదేపదే వేడి చేయడం వల్ల దానిలో ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి. దీనితో పాటు, దానిలోని అన్ని యాంటీ ఆక్సిడెంట్లు కూడా నాశనం అవుతాయి. అటువంటి పరిస్థితిలో, వారు ఆహారం ద్వారా మీ శరీరంలోకి ప్రవేశించే క్యాన్సర్ కారకాలను పెంచడం ప్రారంభిస్తారు. ఉపయోగించిన నూనెను తీసుకోవడం వల్ల కడుపు క్యాన్సర్, గాల్ బ్లాడర్ క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ మొదలైన వాటి ప్రమాదాన్ని పెంచుతుంది. ఉపయోగించిన నూనెను పదేపదే రీసైక్లింగ్ చేయడం వల్ల మీకు గుండె సమస్యలు కూడా వస్తాయి. వాస్తవానికి, ఒకసారి ఉపయోగించిన నూనెను రీసైక్లింగ్ చేయడం వల్ల మీ శరీరంలో కొవ్వు పెరుగుతుంది, ఇది మీ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఉపయోగించిన నూనెను అధిక వేడి మీద మళ్లీ వేడి చేయడం వల్ల అందులోని కొవ్వు ట్రాన్స్ ఫ్యాట్స్‌గా మారుతుంది, ఇవి మన శరీరానికి చాలా హానికరం. అలాంటప్పుడు నూనెను పదే పదే వాడటం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.మిగిలిపోయిన



నూనెను పదేపదే మళ్లీ ఉపయోగించడం వల్ల కడుపు సమస్యలు తీవ్రమవుతాయి. ఉపయోగించిన నూనెను తిరిగి ఉపయోగించడం ద్వారా, మీరు అల్సర్లు, అసిడిటీ, వాపు మొదలైన వాటితో బాధపడవచ్చు. అంతే కాదు, మిగిలిపోయిన నూనెను ఉపయోగించడం మన జీర్ణక్రియకు కూడా మంచిది కాదు. ఇది అజీర్ణం, మలబద్ధకం మరియు విరేచనాలు వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది.వేయించిన తర్వాత మిగిలిపోయిన నూనెను మళ్లీ ఉపయోగించడం వల్ల కూడా ఊబకాయం వస్తుంది. అంతే కాదు, మిగిలిపోయిన నూనెతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం కూడా మధుమేహానికి దారి తీస్తుంది. కాబట్టి ఉపయోగించిన నూనెను వీలైనంత వరకు తిరిగి వాడకూడదు.మీకు అధిక రక్తపోటు ఉన్నట్లయితే, మీరు మిగిలిపోయిన నూనెను ఉపయోగించకుండా ఉండాలి. పదేపదే వేడి చేయడంతో, నూనె ఉచిత కొవ్వు ఆమ్లాలు మరియు రాడికల్‌లను విడుదల చేస్తుంది, ఇది అనియంత్రిత రక్తపోటుకు దారితీస్తుంది.

# కళ్లను చూస్తే రోగం చెప్పవచ్చు.. కళ్లు ఎందుకు అదురుతాయో తెలుసా..?

మీకెప్పుడైనా కనురెప్పలు అదిరాయా ? ఖచ్చితంగా అదిరే ఉంటాయి. ఎందుకంటే అది సహజం. కానీ అలా ఎందుకు జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా ? దానికి అసలు కారణం ఏంటో మీకు చెబుతాం. అదొకటే కాదు. కళ్లను చూసి ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఇట్టే పసిగట్టవచ్చని బ్రిటన్‌లోని ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ రీసెర్చ్ ఇన్నోవేషన్ విభాగం ప్రొఫెసర్ బర్బరా చెబుతున్నారు. ఏ టెస్టులు చేయకుండానే కళ్లను చూసి అనేక రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించవచ్చని అన్నారు. రోగి కళ్ళలోకి లైట్ వేసి డాక్టర్ చెక్ చెయ్యటం మీరు చూసే ఉంటారు. అలా ఎందుకు చేస్తారో తెలుసా.. కనుపాప వెలుతురుకు తక్షణమే స్పందిస్తుంది. ప్రకాశవంతమైన వాతావరణంలో కనుపాప చిన్నదవుతుంది. వెలుతురు తగ్గే కొద్దీ కనుపాప పెద్దది అవుతుంది. షుగర్ ఉన్నవారు ఉదయం పరగడుపున పాలు టీ తాగవచ్చా?తాగితే ఏమవుతుంది? కనుపాప పరిణామం హెచ్చుతగ్గుల ప్రతిస్పందన నెమ్మదిగానో, ఆలస్యంగానో జరిగితే అది అనారోగ్యానికి సూచన, కనుపాప స్పందనల్లో తేడా ఉంటే అల్జీమర్స్ వంటి వ్యాధులు మందుల ప్రభావానికి అది సంకేతం కావచ్చు. కంటిలోని తెల్లగుడ్డు రంగు మారటం కూడా మన శరీరంలో ఏదో తేడా ఉందని ఇందుకు సంకేతం కావచ్చు. కళ్లు ఎరుపు రంగులోకి రక్తంతో ఎరుపెక్కిన రంగులో కనిపిస్తే అది అధిక మోతాదులో మద్యం లేదా మాదకద్రవ్యాలను తీసుకున్న దానికి సంకేతం కావచ్చు. కళ్లలోన ఇన్ఫెక్షన్ కారణంగా కూడా కళ్లు ఎర్రగా మారవచ్చు. 'ఈ' 10 వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతాయి, కరోనా కంటే అధ్వాన్నంగా, చిఊూ యొక్క షాకింగ్ నివేది కంటిలోని తెల్లగుడ్డు పసుపు రంగులోకి మారితే అది జాండీస్, కామెర్ల జబ్బు. కాలేయం వాపు జన్యుపరమైన లేదా ఆటో ఇమ్యూన్ జబ్బులు, కొన్ని రకాల మందులు, వైరస్ లు, ట్యూమర్లు వంటి వాటి వల్ల కూడా ఈ జబ్బు రావచ్చు. కంటి తెల్లగుడ్డు మీద ఒక ఎర్రని రక్తపు చార వంటి



గుర్తు కనిపించింది అంటే అక్కడ రక్తనాళాలు చిట్లిందనేందుకు సంకేతం. ఈ పరిస్థితికి చాలా సందర్భాల్లో కారణాలు తెలియవు. కొన్ని రోజుల్లోనే ఆ చార కనిపించకుండా పోతుంది. అధిక రక్తపోటుతో గానీ మధుమేహానికి గానీ లేదా రక్త సరఫరాలో గడ్డలు కట్టి అడ్డంకులు ఏర్పడి అధిక రక్తస్రావానికి దారితీయడానికి గానీ తెల్లగుడ్డు మీద ఎర్రని చార సూచిక కావచ్చు. కంటిలోని నల్లగుడ్డు చుట్టూ తెల్లని లేదా బూడిద రంగు వలయం కనిపిస్తే అది తరచుగా అధిక కొవ్వుకు చిహ్నంగా గుండె జబ్బు ప్రమాదం ఎక్కువగా ఉందని చెప్పే సంకేతంగా భావిస్తారు. ఈ వలయం మద్యపాన వ్యసనాన్ని కూడా వెల్లడించవచ్చు. అలాగే వయోవృద్ధుల కలలో కూడా ఈ వలయాలు కనిపిస్తుంటాయి. కొందరికి సహజంగానే కళ్లు బయటకు పొడుచుకు వచ్చినట్లు ఉండొచ్చు. కానీ ఉబ్బెత్తు కళ్లు లేనివారికి కళ్ళు బయటకు పొంగుతున్నట్లుగా రావడం మొదలైతే అందుకు థైరాయిడ్ గ్రంధి సమస్య కారణం కావచ్చు. దీనికి చికిత్స తీసుకోవాలి. ఒకటి కన్నా బయటకు పొడుచుకు వచ్చినట్లయితే ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ దానికి కారణం కావచ్చు. కంటి వెనుక ట్యూమర్ ఏర్పడడం కూడా కారణం కావచ్చు. కనురెప్పలు అదరటం కూడా చాలా తరచుగా జరుగుతుంటుంది. దీనికి ఇరిటేషన్, శరీరంలో వేడి సెగలు కారణం కావచ్చు. ఒక్కోసారి అవి కనిపించే దానికన్నా చాలా తీవ్రంగా ఉన్నట్లు అనిపిస్తూ ఉంటాయి. ఈకలు లేదా కనురెప్పలు ఆడటం అనే ఈ పరిస్థితి చాలా వరకు ఒత్తిడి వల్ల కానీ పోషకాహార సంతులనం లోపించడం వల్ల కానీ అధిక మోతాదులో కెఫిన్ సేవించడం వల్ల కానీ జరుగుతుంది. అయితే దీని వల్ల ఎలాంటి ప్రమాదం లేదు.

# ఈ లక్షణాలుంటే మీకు కిడ్నీ సమస్య ఉన్నట్టే..!! ముందే జాగ్రత్తపడండి..!!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మందిలో ఒకరికి కిడ్నీ సంబంధిత వ్యాధి ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ ప్రచురించిన తాజా అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 84 కోట్ల మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి, క్రానిక్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవల కాలంలో మరణాలకు కారణమవుతున్న 10 ప్రధాన వ్యాధుల్లో ఇది ఏడో స్థానంలో ఉంది. ఒక్క భారత్‌లోనే ఏటా 2 లక్షల నుంచి 2:30 లక్షల మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ తన జర్నల్‌లో పేర్కొంది. అలాగే భారత్‌లో పెద్దవారిలో ఎనిమిది నుంచి 10% మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారని చెప్పింది. దీనికి ప్రధాన కారణం కిడ్నీ సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించకపోవడం ఏంటని సమస్య తీవ్రమైన తర్వాత ఇది బయటపడుతుందని ఎంజీఎం హెల్త్ కేర్ హాస్పిటల్ సీనియర్ యూరాలజిస్ట్ మిల్లీమేటర్ చెప్పారు.శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఉన్నాయి. ఇది రక్తంలోని వ్యర్థాలను శరీరానికి అవసరమైన ఖనిజాలలో మూత్రం ద్వారా బయటకు పంపించి స్వచ్ఛమైన రక్తాన్ని శరీరమంతటా పంపిణీ చేస్తాయి. అయితే మన జీవనశైలి తీసుకునే ఆహారం, అలవాట్లు, వంశపారంపర్య సమస్యలు, అనవసర ట్యాబ్లెట్లు మింగడం, ఇతర ఆరోగ్య సమస్యలు, కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతాయి. కిడ్నీ పనితీరు మందగించి శరీరంలోని వ్యర్థాల తొలగింపు విధులు సక్రమంగా నిర్వహించలేనప్పుడు మాత్రమే పలు రకాల కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే ఈ వ్యాధులు ముదిరిపోతాయి. రోజురోజుకి వ్యాధి ముదురుతున్నప్పుడు లక్షణాలు ఒక్కొక్కటిగా కనిపించడం మొదలవుతుందని, ఆ తర్వాత వైద్య పరీక్షల ద్వారా వ్యాధి ఏ స్థాయిలో ఉంది? ఎలాంటి వ్యాధితో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకోవచ్చని డాక్టర్ మిల్లీమేటర్ చెబుతున్నారు.దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి గురైన వారు చాలా కాలం బాధపడాల్సి వస్తుంది. డయాబెటిస్ హైబీపీ ఉన్నవారిలో ఈ వ్యాధి చాలా సాధారణంగా కనిపిస్తుంది. ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. వీటిని పూర్తిగా నయం చేయడం కష్టం.

# షుగర్ ఉన్నవారు ఉదయం పరగడుపున పాలు టీ తాగవచ్చా?తాగితే ఏమవుతుంది?

మధుమేహం అనేది మీ శరీరం ఆహారాన్ని ఎలా శక్తిగా మారుస్తుందో ప్రభావితం చేసే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. ఇది అధిక రక్తంలో చక్కెర స్థాయిలను కలిగి ఉంటుంది. దీన్ని సరిగ్గా నిర్వహించకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. సహజంగా చెప్పాలంటే, మధుమేహం అనేది కోలుకోలేని ఆరోగ్య పరిస్థితి, ఇక్కడ ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కోల్పోతుంది లేదా మీ శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను ఉపయోగించగల సామర్థ్యాన్ని కోల్పోతుంది. ఇన్సులిన్ ఒక ముఖ్యమైన హార్మోన్, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు మీ కణాలను శక్తి కోసం గ్లూకోజ్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తుంది. మధుమేహంలో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి: టైప్ 1 మరియు టైప్ 2. స్త్రీలు ఎలాంటి పురుషులను ఇష్టపడతారు?ఆ రహస్యం ఏంటో మీకు తెలుసా! పైన చెప్పినట్లుగా, మధుమేహం కోలుకోలేనిది కానీ కొన్ని జీవనశైలి మార్పులతో సులభంగా నియంత్రించవచ్చు.ఇక్కడ, మీ సాధారణ ఆహారపు అలవాట్లు మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తాయో మరియు మధుమేహం లక్షణాలకు మిమ్మల్ని ఎలా హాని



చేయగలదో మేము హైలైట్ ఇక్కడ తెలుసుకోండి. ఈ రోజు మీకు మధుమేహం ఉంటే ఖాళీ కడుపుతో పాల టీ తాగవచ్చా? నిపుణుడి నుండి సమాధానాన్ని తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం ఈ వారంలో ఈ తేదీల్లో పుట్టిన వారికి డబ్బు సంపాదించే యోగం ఉంది మధుమేహం అధిక రక్తంలో చక్కెర స్థాయిల ద్వారా వర్గీకరించబడుతుంది, జాగ్రత్తగా పర్యవేక్షించడం మరియు స్మార్ట్ ఆహార నిర్ణయాలు అవసరం. కొన్ని ఆహారాలు మరియు పానీయాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి, మరికొన్ని హానికరమైన స్పైక్‌లను కలిగిస్తాయి. మెరుగైన జీవక్రియ మరియు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వంటి ఆరోగ్య ప్రయోజనాలకు టీ ప్రసిద్ధి చెందింది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలతో వ్యవహరించేటప్పుడు మీరు పాలు టీ తాగినప్పుడు మీ శరీరానికి ఏమి జరుగుతుంది? ఆయుర్వేదం ప్రకారం, ఖాళీ కడుపుతో మిల్క్ టీ తాగడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చెడు సంకేతం. టీలోని కెఫిన్ రక్తంలో చక్కెర అసమతుల్యతను మరింత దిగజారుస్తుంది, ఇది మధుమేహంతో సంబంధం ఉన్న అసౌకర్యం మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది.

# ఎక్కువ నీరు త్రాగడం కూడా ప్రమాదకరమే, అది మిమ్మల్నిచంపేస్తుంది, ఎలాగంటారా?



తాగునీరు మన శరీరానికి ఎంత అవసరమో మనందరికీ తెలుసు. అందుకే నీటిని అమృతం అని కూడా అంటారు. కానీ నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీరానికి హాని కలుగుతుందని కొందరి అభిప్రాయం. అయితే ఇందులో ఎంతవరకు నిజముందో నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. నీరు మనందరికీ అమృతం. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడం ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం మరియు హైడ్రేటెడ్ గా ఉండటానికి తగినంత నీరు త్రాగటం చాలా ముఖ్యం. నీరు త్రాగడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను మనందరికీ తెలుసు, కానీ చాలా సార్లు ప్రజలు తమ దాహాన్ని తీర్చుకోవడానికి చాలా ఎక్కువ నీరు తాగుతారు, ఇది ప్రమాదకరమైనది. ఈ అలవాటు మరణానికి కూడా కారణం కావచ్చు. ఇది నీటి విషానికి కారణమవుతుంది, ఇది ప్రాణాంతకంగా పరిగణించబడుతుంది. అందుకే ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. నేటి రాశిఫలాలు: ఓ రాశి వారి అహం మొడితనం వల్ల చాలా నష్టపోవల్సి ఉంటుంది. 08 ఆగస్ట్ రాశిఫలాన్ని తెలుసుకోండి 'ఈ' 10 వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతాయి, కరోనా కంటే అధ్వాన్నంగా, చిఊూ యొక్క షాకింగ్ నివేది కానీ నీటి కొరతను అధిగమించడానికి, ప్రజలు అవసరానికి మించి నీటిని తాగడం ప్రారంభిస్తారు, ఇది ప్రాణాంతకంగా పరిగణించబడుతుంది. అందుకే ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. రోజులో ఎక్కువ నీరు త్రాగడం వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. ఎక్కువ నీరు త్రాగడం వల్ల కలిగే ష్టాలు తగినంత నీరు తాగడం ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, దానిని ఎక్కువగా తాగడం కూడా తీవ్రమైన హానిని కలిగిస్తుంది. చాలా మంది, ముఖ్యంగా వేడి వాతావరణంలో వ్యాయామం చేసేవారు, తగినంత నీరు తాగడం లేదని ఆందోళన చెందుతారు. అయినప్పటికీ, శరీరంలోని అదనపు నీరు నీటి విషాన్ని కలిగిస్తుంది. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? ఎక్కువ నీరు తాగడం హైపోనాట్రేమియా లేదా వాటర్ ఇంటాక్సికేషన్ అని కూడా అంటారు నిపుణులు. ఇది శరీరం యొక్క ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌కు భంగం కలిగించే పరిస్థితి. అధిక నీరు రక్తంలో సోడియం స్థాయి తగ్గడం వల్ల కణాలు ఉబ్బుతాయి. తీవ్రమైన సందర్భాల్లో, ఇది మూర్ఛలకు దారితీయవచ్చు, ఒక వ్యక్తి కోమాలోకి వెళ్లవచ్చు లేదా మరణం కూడా కావచ్చు. ఎక్కువ నీరు త్రాగడం వల్ల కిడ్నీల మీద అధిక భారం పడుతుంది అంతే కాకుండా నీరు ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం, వాంతులు, గందరగోళం వంటి సమస్యలు కూడా వస్తాయి. శరీరం నుండి అదనపు నీటిని తొలగించడంలో సహాయపడే కిడ్నీలు, ఎక్కువ నీరు త్రాగడం వల్ల అధిక భారం పడతాయి, తద్వారా తగినంత నీటిని తొలగించలేవు. ఎక్కువ నీరు త్రాగితే శరీరం ఉబ్బడం ప్రారంభమవుతుంది ఎక్కువ నీరు తాగడం వల్ల రక్తంలో తక్కువ సోడియం కారణంగా, శరీరం ఉబ్బడం ప్రారంభమవుతుంది. వెంటనే గుర్తించి చికిత్స చేయకపోతే మరణానికి కూడా దారి తీస్తుంది. నీరు విషపూరితం కాకుండా కొబ్బరి నీళ్ళు, తాజా పండ్ల రసం మీ శరీరం వేడిగా ఉన్నప్పుడు లేదా డీహైడ్రేషన్‌లో ఉన్నప్పుడు ఎక్కువ నీరు తాగాలని మీకు అనిపిస్తే, ఒకేసారి ఎక్కువగా తాగకండి. ఒక గ్లాసులో నీళ్ళు తీసుకుని అందులో కాస్త ఉప్పు వేయాలి. ఇది నీటి విషాన్ని కలిగించదు. అంతే కాకుండా కొబ్బరినీళ్లు, నిమ్మరసం, తాజా పండ్ల రసం తాగడం వల్ల దాహం తీరడంతో పాటు నీరు విషపూరితం అయ్యే ప్రమాదం ఉండదు. మీరు వేడి వాతావరణంలో బయటకు వెళ్లినప్పుడల్లా, మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి వస్తువులను తీసుకెళ్లండి. నీరు కాకుండా, అధిక నీటి శాతం ఉన్న పండ్లను తీసుకెళ్లండి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి కొబ్బరి నీరు ఉత్తమ ఎంపిక. దీని కారణంగా దాహం వేయదు మరియు ఎక్కువ నీరు త్రాగకుండా ఉంటారు. మరో గమనించదగ్గ విషయం హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, మితంగా నీరు తాగడం మరియు శరీర అవసరాలపై శ్రద్ధ చూపడం కూడా చాలా ముఖ్యం. సాధారణంగా, సిఫార్సు చేయబడిన రోజువారీ నీటి తీసుకోవడం వయస్సు, బరువు మరియు కార్యాచరణపై ఆధారపడి ఉంటుంది. అయితే, మంచి ఆరోగ్యం కోసం నీరు ఎక్కువగా తాగడం మానుకోవాలి.






# ది రాజాసాబ్.. మారుతి సర్ ప్రైజ్ ప్లాన్?



ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. 'బాహుబలి' తర్వాత పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ రెబల్ హీరో, సలార్ 2, కల్కి 2898 ఏడీ 2, స్పిరిట్ లాంటి భారీ ప్రాజెక్టులతో ఫ్యూచర్ ప్లాన్‌లు సెట్ చేసుకున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజాసాబ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. మారుతి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ సినిమా హారర్, కామెడీ, రొమాన్స్ కలగలిపిన ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందుతోంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్‌లు కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ గ్లిమ్స్‌కు భారీ రెస్పాన్స్ వచ్చింది. ప్రభాస్ నయా లుక్‌తో ఆ టీజర్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇక లేటెస్ట్ సమాచారం ప్రకారం, ఈ సినిమాకు సీక్వెల్ ప్లాన్ చేసే ఆలోచనల్లో ఉన్నట్లు తెలుస్తోంది. కథలో భాగంగా ఆ ముగింపు తర్వాత కొనసాగించేలా స్కోప్ ఉందని దర్శకుడు మారుతి భావిస్తున్నారట. ప్రస్తుత షూటింగ్ పూర్తయ్యాక, ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందనను బట్టి దీని గురించి నిర్ణయం తీసుకుంటారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఇది కేవలం ఆలోచన మాత్రమె అయినా, రాబోయే రోజుల్లో సీక్వెల్ అనౌన్స్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం రాజాసాబ్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ప్రభాస్ ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. కీలక సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర బృందం వేగంగా షూటింగ్‌ను పూర్తిచేయాలని చూస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో సినిమా వాయిదా పడిన నేపథ్యంలో, ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నద్ధమవుతున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. హవేలి బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోన్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ భారీగా తెరకెక్కుతోంది. విజువల్స్, ఎమోషన్స్, కామెడీ మిక్స్‌తో కొత్త తరహా అనుభూతిని ఇవ్వబోతోందని మారుతి ఇప్పటికే హింట్ ఇచ్చారు. మొత్తానికి ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తే, ఓవైపు బడ్జెట్ హంగామా.. మరోవైపు సీక్వెల్ ప్లాన్‌లు గట్టిగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు 'ది రాజాసాబ్ 2' పేరు చర్చల్లోకి రావడం ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని కలిగిస్తోంది. మరి ఇది వాస్తవంగా ఫిక్స్ అవుతుందా లేదా అన్నది వేచి చూడాలి



# శ్రీవల్లిని వదలని పుష్ప రాజ్..!



పుష్ప 2 తో పాన్ ఇండియా సెన్సేషన్ గా మారిన పుష్ప రాజ్ అదేనండి అల్లు అర్జున్ తన నెక్స్ట్ సినిమా తో మళ్లీ రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్నాడు. అట్లీతో అల్లు అర్జున్ చేస్తున్న సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ 500 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమా హీరోయిన్స్ విషయంలో కన్ ఫ్యూజన్ ఏర్పడింది. ఇప్పటికే అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఒక హీరోయిన్ గా దీపిక పదుకొనెని లాక్ చేశారు చిత్ర యూనిట్. దీపిక సినిమాలో చాలా పవర్ ఫుల్ రోల్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇక ఆమెతో పాటు ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా నటిస్తుందని తెలుస్తుంది. జాన్వి కపూర్ ని కూడా ఒక ఇంపార్టెంట్ రోల్ కి తీసుకున్నారని టాక్. ఐతే సినిమాలో మరో హీరోయిన్ కూడా అవసరం ఉండగా ఆ ఛాన్స్ ని రష్మిక మందన్నకి ఇచ్చారని చెబుతున్నారు. అల్లు అర్జున్ పుష్ప 1, 2 సినిమాలో శ్రీవల్లి పాత్రలో రష్మిక మందన్న నటించింది. అల్లు అర్జున్, రష్మిక జోడీ సూపర్ హిట్ అనిపించుకుంది. ఐతే వీరిద్దరు పుష్ప 3 కూడా చేయాల్సి ఉన్నా ఈలోగా అట్లీ సినిమాలో రష్మికని తీసుకుంటున్నారట. రష్మిక సెలక్షన్ అల్లు అర్జున్ వల్లే అని అంటున్నారు. ఈమధ్య రష్మిక చేస్తున్న సినిమాలు మాక్సిమం సూపర్ హిట్ అవుతున్నాయి. ఆమె హిట్ సెంటిమెంట్ కూడా ప్రాజెక్ట్ లకు కలిసి వస్తున్నాయి. అందుకే అల్లు అర్జున్ అట్లీ తమ సినిమాలో కూడా రష్మికని తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. సో రష్మిక ఎంట్రీ ఇచ్చింది అంటే ఇక ఆ సినిమా రేంజ్ మరింత పెరిగినట్టే. బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లో కూడా బడా సినిమాలు సైన్ చేస్తున్న రష్మికకు అల్లు అర్జున్ ఆఫర్ మళ్లీ ఆమె సత్తా చాటేలా ఉంటుందని చెప్పొచ్చు. అల్లు అర్జున్ సినిమాతో పాటు విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యన్ సినిమాలో కూడా రష్మిక ఛాన్స్ అందుకున్నట్టు తెలుస్తుంది. అల్లు అర్జున్ ఈ సినిమాలో సూపర్ హీరోగా కనిపిస్తాడని తెలుస్తుంది. సినిమా అనౌన్స్ మెంట్ వీడియోతోనే గూస్ బంప్స్ వచ్చేలా చేశాడు అట్లీ. తప్పకుండా ఈ సినిమాతో పాన్ ఇండియా లెవెల్ లో మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేసేందుకు అల్లు అర్జున్ సిద్ధమవుతున్నాడు

# కంటెంట్ ఉన్న దర్శకుడితో అక్కినేని న్యూ కాంబో!



యువసామ్రాట్ నాగచైతన్య ప్రస్తుతం వరుసగా డిఫరెంట్ జానర్స్ లో సినిమాలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్కెట్ ను స్థిరపరుచుకుంటున్నాడు. ఇటీవల తండేల్ సక్సెస్‌తో తిరిగి ఫామ్‌లలోకి వచ్చిన చై ప్రస్తుతం మైథలాజికల్ థ్రిల్లర్ ఔఅ24తో బిజీగా ఉన్నాడు. ఇక ఆ ప్రాజెక్ట్ తర్వాత చేసే సినిమా ఏంటన్నది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు అందుకు సంబంధించిన ఇంట్రస్టింగ్ బజ్ బయటకు వచ్చింది. టాలీవుడ్‌లో మాస్ యాక్షన్, స్పై థ్రిల్లర్ సినిమాల మీద ఫుల్ ఫోకస్ పెరుగుతుండగా.. నాగచైతన్య కూడా అదే ట్రాక్ ఫాలో అవుతాడని తాజా సమాచారం. తాజాగా ఓ బిగ్ ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తున్న సమాచారం ప్రకారం.. చైతన్య తన నెక్స్ట్ మూవీకి బ్లాక్‌బస్టర్ తమిళ డైరెక్టర్ పీఎస్ మిత్రన్‌తో చేతులు కలపబోతున్నాడు. సర్దార్, అభిమన్యు, హీరో వంటి సినిమాలతో తమిళనాట తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న మిత్రన్.. ఇప్పుడు తెలుగులోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడట. ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ తెలుగులో నాగచైతన్యతో ఉంటుందని ఇండస్ట్రీ టాక్. ఈ మాస్ యాక్షన్ డ్రామాను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది. ఇంతకుముందు ఈ సంస్థలో అఖిల్ అక్కినేని ఏజెంట్ సినిమా వచ్చింది. ఇప్పటికే మిత్రన్ 'సర్దార్ 2' మూవీ పనుల్లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా డ్యుయల్ రోల్‌లో కార్తీ నటించబోతున్నారు. అయితే సర్దార్ 2 తర్వాత స్టార్ట్ చేసే సినిమా నాగచైతన్యతోనే ఉండబోతుందని ఫిక్స్ అయ్యిందట. కథ, స్క్రీన్‌ప్లే రచన ఇప్పటికే రెడీ అయినట్లు తెలుస్తోంది. ఈ సినిమా స్పై డ్రామా కానుందని టాక్. ఇక భారీ మేకింగ్, యాక్షన్ ఎలిమెంట్స్ కలిపి డిజైన్ చేస్తున్నారట. ఈ ప్రాజెక్ట్‌లో నాగచైతన్యకి పూర్తి స్థాయి మార్పు కనిపిస్తుందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. యాక్షన్ హీరోగా కొత్తగా కనిపించే ప్రయత్నమే ఇది. సరికొత్త బ్యాక్‌డ్రాప్, ఇంటెలిజెన్స్ టచ్‌తో స్క్రిప్ట్ రెడీ అవుతోందట. మొత్తానికి నాగచైతన్య, మిత్రన్ కాంబో సినిమా చర్చ మొదలైన దగ్గర నుంచే ఫ్యాన్స్ లో భారీ బజ్ మొదలైంది. ఈ సినిమాపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ.. వచ్చే నెలలో అప్డేట్ ఇచ్చే ఛాన్స్ ఉందని సమాచారం.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**